మదన్‌లాల్ గెలుపే లక్ష్యంగా ముమ్మరంగా ప్రచారం

కొణిజర్ల: మదన్‌లాల్‌కు హారతిపట్టి ఆశీర్వదిస్తున్న మహిళలు, ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్, పక్కన ఎంపీ నామ, నృత్యాలు చేస్తున్న కళాకారులు

కారేపల్లి, నవంబర్ 6: వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు దూసుకుపోతున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గడప గడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో గాదెపాడు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరేందర్, అడ్డగోడ ఐలయ్య, దాచేపల్లి కృష్ణారెడ్డి, నన్నబాల మల్లయ్య, బానోత్ కుమార్, మాలోత్ కిశోర్, కేశోత్ స్వప్న, డేగల ఉపేందర్, ఎండీ హనీఫ్, రోశయ్య, బత్తుల శ్రీను, భూక్యా రాంకిశోర్, బత్తుల బాబూరావు, కేలోత్ పంతులు, బానోత్ కోటి, మద్దెబోయిన సత్యనారాయణ, సూర్యకుమార్, ప్రసాద్, నారాయణ, రమేశ్, కోటేశ్వరరావు, ఎజ్జు దాసు, ఈదర కోటేశ్వరరావు, దమ్మాలపాటి ప్రసాద్, సతీశ్, రాము, అర్జున్ పాల్గొన్నారు.

సిరిపురంలో..

వైరారూరల్, నవంబర్ 6: వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్‌తు మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని సిరిపురం గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. కారు గుర్తుపై ఓటు వేసి మదన్‌లాల్‌ను గెలిపించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో నాయకులు కామినేని శ్రీనివాసరావు, మట్టూరి సత్యనారాయణ, గోరంట్ల చందు, నారపోగు రాంబాబు, అయినాల కనకరత్నం, తడికమళ్ల నాగశేషు, శ్రీనివాసరావు, రామారావు, వాకదాని వీరభద్రం, చప్పిడి భాస్కర్, తడికమళ్ల నాగేశ్వరరావు, గోరంట్ల వీరయ్య, తడికమళ్ల శ్రీనివాసరావు, మోరంపూడి ప్రసాదరావు, నవీన్ పాల్గొన్నారు.

కారేపల్లి: వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ వాంకుడోత్ జగన్

5వ వార్డులో..

వైరాటౌన్, నవంబర్ 6: మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ మదన్‌లాల్ విజయాన్ని ఆకాంక్షిస్తూ వార్డు సభ్యులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మదన్‌లాల్‌కు ఊరూరా జననీరాజనం

కొణిజర్ల, నవంబర్ 6: వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం మండలంలో తలపెట్టిన ఎన్నికల ప్రచారం మండలంలోని రాజ్యాతండా నుంచి అమ్మపాలెం, తనికెళ్ల, తుమ్మలపల్లి, బోడియాతండా, అన్నవరం, రామనర్సయ్యనగర్ గ్రామాల మీదుగా సాగింది. దీంతో ఆ పార్టీ శ్రేణులు ఊరూరా పూలవర్షంతో ఘనస్వాగతం పలికారు. ప్రతి ఊర్లో మహిళలు అధిక సంఖ్యలో హాజరై హారతిచ్చి బొట్టు పెట్టి స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచార రథం వెంట ప్రత్యేక కోలాట బృందం, కళాజాత ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్శనగా నిలిచాయి. మండలంలోని రాజ్యాతండాలో బీఆర్ఎస్ నాయకులు మదన్‌లాల్‌కు క్రేన్ సహకారం భారీ గజమాలతో సత్కరించారు. ఆయన వెంట బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

కారేపల్లి: ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు,నాయకులు, వైరా రూరల్: సిరిపురంలో నాయకులు, కార్యకర్తలు, వైరా టౌన్: 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్

వైరాలో రెండు నామినేషన్‌లు దాఖలు

వైరాటౌన్, నవంబర్ 6: వైరా నియోజకవర్గానికి స్వతంత్ర్య అభ్యర్థులుగా సోమవారం రెండు నామినేషన్‌లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. విద్యార్థుల రాజకీయ పార్టీ తరపున స్వతంత్ర్య అభ్యర్థిగా ఏన్కూరు మండలం గార్లొడ్డు గ్రామానికి చెందిన గుగులోతు బావు సింగ్, అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ తరపున పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామానికి చెందిన మాలోత్ శ్యామ్‌లాల్‌నాయక్ రెండు సెట్లు నామినేషన్ దాఖలు చేశారు.

రేపు మండలంలో మదన్‌లాల్ ప్రచారం

వైరారూరల్, నవంబర్ 6: వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ బుధవారం మండంలో ఎన్నికల ప్రచారం చేపడుతారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 8గంటలకు గండగలపాడు, 9గంటలకు లక్ష్మీపురం, 10 గంటలకు ముసలిమడుగు, 11గంటలకు కొండకొడిమ, మధ్యాహ్నం 12గంటలకు ఖానాపురం గ్రామాల్లో ప్రచారం చేస్తారన్నారు. మధ్యాహ్నం భోజనం అనంతరం 2గంటలకు గోవిందాపురం,3 గంటలకు గన్నవరం, సాయంత్రం 4గంటలకు దాచాపురం, 5గంటలకు గరికపాడు, 6గంటలకు లింగన్నపాలెం గ్రామాల్లో మదన్‌లాల్ ప్రచారం నిర్వహిస్తారని, ప్రచారంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు, నవంబర్ 6: కల్లూరులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మండల పార్టీ కార్యాలయం నాయకులకు అందుబాటులో ఉంటుందని, ఎన్నికలకు సంబంధించి ఏ నిర్ణయాలు తీసుకోవాలన్నా అందరూ కలిసి కార్యాలయంలో చర్చించుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాలెపు రామారావు, బీరవల్లి రఘు, కట్టా అజయ్ బాబు, లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ, కాటంనేని వెంకటేశ్వరరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, బోబోలు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు గిరిజనుల సంపూర్ణ మద్దతు

మాట్లాడుతున్న బాదావత్ లక్ష్మణ్‌నాయక్

వైరాటౌన్, నవంబర్ 6: ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల కోసం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శమని, గిరిజనుల అభివృద్ధి కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీకి ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో గిరిజన విద్యార్థి సంఘాలు, గిరిజనులు సంపూర్ణ మద్దతు ఇస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, ఆలిండియా బంజారా స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాదావత్ లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. ఆలిండియా బంజారా స్టూడెంట్ ఆర్గనైజేషన్ జాతీయ కమిటీ, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వైరాలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. మా తండాల్లో మా రాజ్యం అనే నినాదంతో 2,456 తండాలను గ్రామపంచాయతీలుగా చేయడం, గిరిజన రిజర్వేషన్ 6శాతం నుంచి 10శాతం పెంచి లంబాడీ గిరిజనుల్లో వెలుగును నింపిన మహోన్నతమైన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. వందల సంవత్సరాలుగా సాగు చేసుకొని జీవిస్తున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చి ఆదుకున్నారని అన్నారు. గిరిజన ప్రేమికుడైన కేసీఆర్‌కు గిరిజనులు సంపూర్ణ మద్దతు తెలిపి మరోసారి తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకోసం మన తోడ్పాటును అందించాలని లక్ష్మణ్‌నాయక్ పిలుపునిచ్చారు. కారు గుర్తుపై ఓటు వేసి వైరా నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి కొర్రా శివనాయక్, రాష్ట్ర కార్యదర్శి వినోద్‌నాయక్, ఉపాధ్యక్షులు మోహన్‌నాయక్, శ్రీనునాయక్, సతీశ్, సాయి, శివ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో వైద్యశిబిరం

విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి సురేశ్

కారేపల్లి, నవంబర్ 6: మండలంలోని అప్పాయిగూడెం గ్రామ పంచాయతీలోని తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. మండల వైద్యాధికారి సురేశ్ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎవరి దుస్తులు వారే ఉపయోగించుకొని అంటువ్యాధులకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ సూర్యం, ఏఎన్ఎం ఉండం రాధ, నర్సమ్మ, ప్రిన్సిపాల్ లిల్లి, ఆశ, రాజేశ్వరి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సత్తుపల్లి టౌన్, నవంబర్ 6 : జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపట్టేందుకు అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 8వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు తమ సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరుకావాలని, పూర్తి వివరాలకు 9440476739ను సంప్రదించాలని కోరారు.

పిల్లల కోసం తొలిమెట్టు శిక్షణా కార్యక్రమం

సత్తుపల్లి టౌన్, నవంబర్ 6: జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పీవోలు బంగారి, శ్రీనివాస్ సరీన్‌ల ఆధ్వర్యంలో పిల్లల కోసం తొలిమెట్టు అంశంపై ఒకరోజు శిక్షణా శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, పానెం రామచందర్‌రావు, ఎం రాంబాబు, మాధవి, శ్రీనివాసరావు, శ్రీధర్, ప్రభావతి, రాజ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్

వ్యక్తిపై కేసు నమోదు

సత్తుపల్లిరూరల్, నవంబర్6: నారాయణపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు కింద పడి మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకున్నది. సీఐ మోహన్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కాలసాని సత్యనారాయణ, ధనమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు. చిన్నకుమారుడు సురేశ్ కొంతకాలంగా మద్యానికి బానిసై ఆదివారం రాత్రి మద్యం సేవించి వచ్చి తల్లిదండ్రులను కొడుతుండగా పెద్దకుమారుడు శ్రీను వచ్చి ఇద్దరిని వీడదీసే క్రమంలో సురేశ్ తూలి రాయిపై పడి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తల్లి ధనమ్మ ఫిర్యాదుతో పెద్దకుమారుడు శ్రీనుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి రామానుజాచార్యుల దివ్య విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

టేకులపల్లి, నవంబర్ 6: స్థానిక కోదండ రామాలయంలో రామానుజచార్యుల దివ్య విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మహోత్సవాలకు సంబంధించి ప్రచార కరపత్రాలను ఏపీలోని నంద్యాల జిల్లా ఎస్పీ కుడితి కల్యాణి రఘువీరరెడ్డి, స్థానిక సర్పంచులు బోడ నిరోష, బోడ సరిత సోమవారం ఆవిష్కరించారు. మంగళ, బుధ, గురువారాల్లో మహోత్సవాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో బోడ మంగీలాల్‌నాయక్, గుడిపూడి సత్యనారాయణ, ఇస్లావత్ మంగ్యానాయక్, నరేశ్, శంకర్ పాల్గొన్నారు.